
S.C.I.M. GOVT. COLLEGE
AUTONOMOUS
Accredited by NAAC 'A' Grade with CGPA 3.18
Tanuku, West Godavari, Andhra Pradesh. AISHE CODE-C-24205
(Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram) An ISO 9001,14001,50001 Institution

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

## 21.02.2024



39

14.02.2024
తణుకు


ఈరోజు కళాశాల తెలుగు విభాగము నందు సమావేశమై ఈనెల 21 వ తేదీన మాతృభాషా దినోత్సవమును జరుపుట గురించి చర్చించబడినది.

నిర్ణయములు :-

* 21.02.2024 వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవమును ఘనంగా నిర్వహించవలెనని, ఈ కార్యక్రమమునకు డి.ఆర్.జి. ప్రభుత్వ కళాశాల, వెంటపాడు కు చెందిన తెలుగు అధ్యాపకులు మరియు కవి అయిన డా.. సుంకర గోపాలయ్య గారిని ఆహ్వానించవలెనని నిర్ణయించబడినది.
* 19.02.2024 వ తేదీన కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పద్య పఠన పోటీలు నిర్వహించవలెనని నిర్ణయించబడినది.
* కళాశాల గ్రీన్ పాలసీ లో భాగంగా మాతృభాషా దినోత్సవం సందర్భంగా, తెలుగు విభాగం తరపున మొక్కలు నాటి, వాటి బాధ్యతను తెలుగు అధ్యాపకులైన మేము తీసుకోవాలని నిర్ణయించబడినది.

డా. కనక మహాలక్ష్మి
Lecturer-in-Charge
Department of Telugu
S.C.I.M. GOVT. COLLEGE
TANUKU – 534211
West Godavari District
Andhra Pradesh

## Meeting Minutes



# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

67

21.02.2024,
తణుకు.

శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), తణుకు నందు 21.02.2024 వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భముగా కళాశాల సెమినార్ హాల్ నందు సభా కార్యక్రమం నిర్వహించబడును. కావున విద్యార్థినీ విద్యార్థులందరూ కార్యక్రమమునకు హాజరు కావలెనని తెలియజేయడమైనది.

వేదిక :- కళాశాల సెమినార్ హాల్
సమయం :- మధ్యాహ్నం 02.30 గం॥లకు
ముఖ్య అతిథి :- డా. సుంకర గోపాలయ్య, తెలుగు అధ్యాపకులు, కవి
డి. ఆర్. జి. ప్రభుత్వ కళాశాల, [illegible].

ఇట్లు
కళాశాల తెలుగు విభాగం
D.K.M. [signature]

Lecturer-In-Charge
Department of Telugu
S.C.I.M. GOVT. COLLEGE
TANUKU – 534211
West Godavari District
Andhra Pradesh

| | I BA | B.Com | B.Sc |
|---|---|---|---|
| I Year | [signature] | [signature] | [signature] |
| II Year | B. [signature] | [signature] | [signature] |
| III Year | [signature] | | |

**Circular**

**లక్ష్యాలు**

- **మాతృ భాష యొక్క విశిష్టతను, గొప్పదనాన్ని విద్యార్థులకు తెలియజేయడం**
- **మాతృ భాష వలన కలిగే ప్రయోజనాలను గూర్చి వివరించడం**

**వేదిక** : కళాశాల సెమినార్ హాల్

**పాల్గొన్న అధ్యాపకులు** : 8

**పాల్గొన్న విద్యార్థులు** : 65





వ్యాస రచన పోటీ నిర్వహిస్తున్న తెలుగు అధ్యాపకురాలు శ్రీమతి B.S.L.పద్మశ్రీ గారు

అంశం :- బోధనా మాధ్యమంగా మాతృభాష ఆవశ్యకత




వక్తృత్వ పోటీలో మాట్లాడుతున్న విద్యార్థిని జి. అమృతాసేస్, బి.ఎస్సీ కెమిస్ట్రీ

అంశం :- తెలుగు భాష ప్రాధాన్యత

## వ్యాసరచన, వక్తృత్వం, పద్య పఠన పోటీలలో విజేతలైన వారి వివరములు

**వ్యాస రచన :-**

ప్రథమ బహుమతి – యస్. మహాలక్ష్మి, బి. యస్. సి, బోటనీ

ద్వితీయ బహుమతి – యస్. జ్ఞాన శ్రీ దుర్గా పద్మావతి, I బి. కామ్. కంప్యూటర్ అప్లికేషన్

తృతీయ బహుమతి – కే. నవ్యశ్రీ, I బి. ఏ. ఎకనామిక్స్

తృతీయ బహుమతి – జె. భాగ్యవతి, I బి. యస్సీ. కెమిస్ట్రీ

**వక్తృత్వం :-**

ప్రథమ బహుమతి – బి. శ్రీనివాస్ – I బి. ఏ. ఎకనామిక్స్

ద్వితీయ బహుమతి – మా. శ్రీలత – I బి. యస్. సి. కంప్యూటర్ సైన్స్

**పద్య పఠనం :-**

ప్రథమ బహుమతి – జి. అమృతా సేస్ - I బి. యస్. సి, కెమిస్ట్రీ

ద్వితీయ బహుమతి – టి. పూర్ణ ప్రకాష్ - I యమ్. యస్సీ., కెమిస్ట్రీ




సభను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ముఖ్య అతిథి డా. సుంకర గోపాలయ్య, తెలుగు అధ్యాపకులు, కవి, డి. ఆర్. జి. ప్రభుత్వ కళాశాల, పెంటపాడు



వ్యాస రచన పోటీలో ద్వితీయ బహుమతి విజేత I. జ్ఞాన శ్రీ పద్మావతి , I B. Com



స్థానిక శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల( స్వయం ప్రతిపత్తి )నందు అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. కే. ఫణిధర్ గారి అధ్యక్షతన కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి. ఆర్. జి. ప్రభుత్వ కళాశాల, తాడేపల్లిగూడెంకు చెందిన తెలుగు అధ్యాపకులు మరియు కవి అయిన డాక్టర్ సుంకర గోపాలయ్య గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ మాతృ భాష యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు. అలాగే ముఖ్య అతిథి డా. సుంకర గోపాలయ్య గారు మాట్లాడుతూ మన మాతృభాషతో పాటుగా ఇతర భాషలను కూడా నేర్చుకోవాలని, అలాగని మన మాతృభాషను మనం విస్మరించరాదన్నారు. మన మాతృ భాష అయిన తెలుగు భాషను మాట్లాడడడానికి నేటి తరం వారు సిగ్గుపడుతున్నారని, మనభాషను మాట్లాడడం మనం గర్వంగా భావించాలని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, పద్య రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. తదనంతరం కళాశాల ఆవరణలో తెలుగు విభాగం వారు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల తెలుగు అధ్యాపకులు శ్రీమతి డి. కనక మహాలక్ష్మి, శ్రీమతి బి. యస్. యల్. పద్మశ్రీ, బోటనీ అధ్యాపకురాలు శ్రీమతి సి. హెచ్. దేవి, ఎకనామిక్స్ అధ్యాపకురాలు శ్రీమతి బి. శిరీష, ఆంగ్ల అధ్యాపకురాలు శ్రీమతి జి. కమల మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

epaper.eenadu.net

# ఘనంగా మాతృభాషా దినోత్సవం

**పెంటపాడు, న్యూస్‌టుడే :** పెంటపాడులోని డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్.వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సాహిత్య పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతుల అందజేశారు. ముఖ్యఅతిథిగా తెలుగు వికీపీడియా అధిపతి సూరంపూడి పవన్‌సంతోష్‌కుమార్ పాల్గొని మాతృభాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుంకర గోపాల్, పి.రామచంద్రుడు, ఎన్.శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

**తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే:** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను తెలుగు భాషకు అనుసంధానం చేస్తే మరింత అభివృద్ధి చెందుతుందని వికీపీడియా సంస్థ కమ్యూనిటీ మేనేజరు ఎస్.పవన్ సంతోష్ పేర్కొన్నారు. తెలుగు సాహితీ సమాఖ్య స్వర్ణోత్సవాలు, మాతృభాషా దినోత్సవం సందర్భంగా గూడెం మండలం పెదతాడేపల్లిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 'రేపటి తెలుగు' అనే అంశంపై బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు మందా బ్రహ్మాజీ, పూర్వ అధ్యక్షుడు ఈతకోట తాతాజీ, లయన్స్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం: మాట్లాడుతున్న పవన్ సంతోష్

**తణుకు, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరు ఇతర భాషలను నేర్చుకోవాలని అలాగని మాతృభాషను విస్మరించకూడదని తాడేపల్లిగూడెం డీఆర్‌జీ ప్రభుత్వ కళాశాల తెలుగు ఆధ్యాపకుడు డాక్టర్ సుంకర గోపాలయ్య అన్నారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం బుధవారం స్థానిక చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు మాట్లాడటానికి నేటి తరం సిగ్గు పడుతోందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఆర్‌కే ఫణిధర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తణుకు: వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

**అత్తిలి పట్టణం, న్యూస్‌టుడే :** అత్తిలి మండలం బల్లిపాడులోని ఉన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.ఎం.దత్ మాట్లాడుతూ మాతృభాష ప్రపంచంలోనే గొప్పదని కొనియాడారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు చదరం వెంకట్రావును ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

Date : 22/02/2024 EditionName : ANDHRA PRADESH( WEST GODAVARI ) PageNo : 05

దినోత్సవం సందర్భంగా శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక   నిలిపితే అక్షరం జీవితం నిలుపుతుందని అన్నారు. ఈ   వెంకటేశ్వరి లు తెలుగు భాష విశిష్టత గురించి

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో తెలుగు తీయదనాన్ని చాటి చెప్పిన విజేత ఎన్.మహాలక్ష్మి



**భీమవరం ఆంధ్ర సింహం బ్యూరో :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణం లోని చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ కళాశాల లో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ క్రమంలో వ్యాసరచన పోటీలో కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా నాగిసెట్టి.మహాలక్ష్మి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నది.ఈ సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం లో నాగిసెట్టి మహాలక్ష్మి వ్రాసిన వ్యాసరచన గురించి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెంటపాడు డి ఆర్ జి కళాశాల తెలుగు ఉపన్యాసకులు సుంకర గోపాలయ్య వివరిస్తూ, దేశ భాష లందు తెలుగు లెస్స అని కీర్తించిన తెలుగును సుసంపన్నం చేసుకోవడానికి మనం చేయవలసిన కర్తవ్యాన్ని, పరభాషా పదాలతో మిళితమై అస్తిత్వం కోల్పోతున్న తెలుగు భాషను , తేనెలూరే తియ్యటి అమ్మ భాష ను, పరిరక్షించుకోవాలి అని చక్కటి అభిప్రాయాలతో, సునిశితమైన సూచనలతో తెలుగును అభిమానించమని, తనదైన శైలిలో చక్కగా వ్యక్తీకరించిన, మొదటి సంవత్సరం చదువుతున్న నాగి సెట్టి మహాలక్ష్మి ని అభినందించి తీరవలసిందే నని ఆయన బహుమతి ని ప్రధానం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ప్రిన్సిపల్ ఫణి ధర్, తెలుగు ఉపన్యాసకురాలు కనక మహాలక్ష్మి,పద్మ, వృక్షశాస్త్ర ఉపన్యాసకురాలు చాముండేశ్వరి దేవి, ఆంగ్ల ఉపన్యాసకురాలు కమల,చరిత్ర ఉపన్యాసకురాలు తదితరులు పాల్గొని అభినందించారు.

22/02/2024 | West Godavari | Page : 5
Source : http://epaper.prabhanews.com/

**తణుకు టౌన్:** తెలుగు భాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తెలుగు భాష మాధుర్యాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తాడేపల్లిగూడెం డీఆర్‌జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు, కవి సుంకర గోపాలయ్య చెప్పారు. బుధవారం తణుకులోని ఎస్కేఎస్సీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆర్‌కే ఫణిధర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాలయ్య మాట్లాడుతూ మన మాతృ భాషతో పాటు ఇతర భాషలను కూడా అభ్యసించాలని, అలా అని మాతృ భాషను నిర్లక్ష్యం చేయకూడదని చెప్పారు. మాతృభాష యొక్కల విలువలను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

22/02/2024 | West Godavari(West Godavari District) | Page : 11
Source : https://epaper.sakshi.com/